తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

www.janamsakshi.org

శనివారం
27 సెప్టెంబర్ 2025

పేజీలు : 8



## ఇందిరమ్మ ఇళ్ళను అధికారులతో కలిసి పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

### తేల కంటి గూడెం లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చే ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం

**కనగల్, సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**

మండలంలోని తేలగంటి గూడెంలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించడానికి రాష్ట్ర రోడ్డు భవనముల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. శుక్రవారం మండలంలోని తేల కంటి గూడెంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను అధికారులతో కలిసి పరిశీలన చేసి మంత్రి పర్యటనలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని దీనికి సంబంధించిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. ఆమె వెంట హౌసింగ్ పీడీ రాజకుమార్, ఆర్డిఓ అశోక్ రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్



పద్మ, ఎంపీడీవో సుమలత, హౌసింగ్ ఏ. ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి క్రాంతి, మాజీ సర్పంచ్ బోగారి రాంబాబు, తదితరులున్నారు.



## నేరేడుచర్ల మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

నేరేడుచర్ల (జనంసాక్షి) :

మున్సిపాలిటీ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో నీ జాన్ పహాడ్ రోడ్డులో ఎస్.డి.ఎఫ్ నిధులు 41.25 లక్షలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పనకు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ వెంకటేశ్వర్లు డిఈ రమాదేవి కమిషనర్ అశోక్ రెడ్డి, ఏఈ స్వాతి మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ వైస్ చైర్మన్ అలక సరిత, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన వెంకట్ రెడ్డి,నూకల సందీప్ రెడ్డి, చలసాని శ్రీనివాస రావు ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ నరసింహా

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

గ్రంథాలయాల నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందని, ప్రతి గ్రంథాలయం విజ్ఞాన భాండాగారమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యక్రమం సందర్భంగా జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి, పుస్తకాల కొనుగోలు కోసం పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జిల్లా ఎస్పీ నరసింహ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహను మంత్రి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయం అనేది విద్య, వైజ్ఞానిక నిధి భాండాగారమని అన్నారు.



## బోధకులు ఆయా పోస్టుల ఇంటర్వ్యూలకుభారీగా తరలివచ్చిన అభ్యర్థులు

**కల్లూరు సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**

కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో శుక్రవారం జరిగిన బోధకులు,ఆయా పోస్టులకు సంబంధించి ఇంటర్వ్యూలకు పలు మండలాలకు చెందిన అభ్యర్థులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బారులు తీరి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తల్లాడ ఏన్కూరు పెనుబల్లి వేంసూరు మండలాలకు చెందిన అభ్యర్థులు సుమారుగా 400 మంది పాల్గొన్నారు. ఆయా మండలాల పరిధిలోని బోధకులు ,ఆయా, 8 పోస్టులకు మొత్తం 400 మంది హాజరైనట్లు సమాచారం. అభ్యర్థులు చంటి పిల్లలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటర్వ్యూలో పాల్గొనేందుకు వరుస క్రమంలో నిలబడి ఉన్నారు. కూర్చునేందుకు బల్లలు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదని అభ్యర్థులు తెలిపారు చెట్ల కిందనే కూర్చొని ఇంటర్వ్యూలకు పాల్గొన్నారు. భర్త సంకలో పిల్లలు ఎత్తుకొని ఉండటం భార్య వరుస క్రమంలో నిలవబడి ఉండటం కనబడింది. మూడో సంవత్సరం నుండి 5వ సంవత్సరం వరకు పిల్లలకు విద్యాబోధన చేసేందుకు ఈ కేంద్రాలు ప్రారంభించబోతున్నట్లు వారు తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా ఈ కేంద్రాలు త్వరలో ప్రారంభించి విద్యాబోధన చేసేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని అధికారులు






తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరుసబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పర్యవేక్షణలో తహసిల్దార్లు కరుణాకర్ రెడ్డి ,శేషగిరిరావు, శ్రీనివాసరావు లతోపాటు తల్లాడ ఎంఈఓ దామోదర్ ప్రసాద్ సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై

### అక్రమ సంపాదన కోసం అడ్డదారుల్లో అధికారులు..

### న్యాయం కోసం వెళితే లంచం డిమాండ్ చేస్తున్న పోలీస్..

మణుగూరు, సెప్టెంబర్ 26 (జనం సాక్షి): లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీ కి చిక్కిన ఘటన మణుగూరు మండలంలో శుక్రవారం చోటుచేసుకున్నాయి. మణుగూరు మండలంలో పనిచేస్తున్న ఎస్ఐ రంజిత్ ఒక కేసు విషయంలో డబ్బులు డిమాండ్ చేస్తూ అనిశా అధికారులకు చిక్కారు. ఓ కేసు విషయంలో స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్సై రంజిత్ రూ.40 వేలు డిమాండ్ చేశాడని బాధితుల ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు ఆడియో, వీడియో టేపుల ఆధారంగా ట్రాప్ చేసి పక్క సమాచారంతో ఎస్సై రంజిత్ ను ఖమ్మం ఇంచార్జ్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. రక్షక భట నిలయంలో భక్షకులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. గతంలో ఇదే స్టేషన్లో సీఐ అనిశా కు చిక్కిన విషయం విదితమే అయినా వారిలో మార్పు రావడం లేదు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్తే



రక్షణ కల్పించాల్సిన పోలీసులు లంచాలకు అలవాటు పడితే బాధితులు ఎవరితో చెప్పుకోవాలి. హద్దులు దాటి బాధితులను ఒత్తిడికి గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తుంటే మరో దారి లేక బాధితులు ఏసీబీ ని ఆశ్రయిస్తున్నారు.

# కె. ఆర్. ఆర్. జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

**కోదాడ, సెప్టెంబర్ 26( జనంసాక్షి):** కోదాడ కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ – టీచర్ సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. తెలంగాణ ప్రభుత్వం, ఇంటర్మీడియట్ బోర్డు ప్రభుత్వ ఇంటర్ కళాశాలలలో విద్యార్థుల తల్లిదండ్రులు, లెక్చరర్స్ తో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి 100 మందికి పైగా తల్లిదండ్రులు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఇంటర్ విద్యా కమీషనర్ ప్రభుత్వ ఇంటర్ కళాశాలలపై




ప్రత్యేక దృష్టి పెట్టి, కళాశాలలకు కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేశారని, అందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలను, ఉచిత విద్యను, అలాగే వ్యక్తిత్వ వికాసం కోసం, యోగా లాంటి తరగతులను, శారీరక దారుఢ్యం పెంచుకోవడం కోసం క్రీడలు అందుకు కావలసిన సామాగ్రిని ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకటేశ్వర్లు, సంక్షేమ హాస్టల్ అధికారులు,, కళాశాల అకాడమిక్ ఇంచార్జి ఆర్. పిచ్చిరెడ్డి, జి. యాదగిరి,వి. బల భీమరావు, ఆర్. రమేష్,పి. రాజేష్,ఎం. రత్నకుమారి,బి.రమేష్ బాబు ,జి.వెంకన్న, కె.రామరాజు, జి. రవి కిరణ్, కె. సతీష్,జి.నాగరాజు,పి. తిరుమల, ఈ. నరసింహారెడ్డి, ఎస్. గోపికృష్ణ, ఎస్.కె.ముస్తఫా, ఎస్. కె. ఆరిఫ్,కె. శాంతయ్య, ఎన్.జ్యోతిలక్ష్మి, ఆర్.చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, టి. మమత, డి. ఎస్. రావులతోపాటుగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, అధ్యాపకుల సమిష్టి కృషితోనే విద్యార్థుల భవిష్యత్తు : డిఐఈఓ భాను నాయక్

**నేరేడుచర్ల( జనంసాక్షి) :**

విద్యార్థులపై తల్లిదండ్రులతోపాటు అధ్యాపకులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాల అధిరోహించేలా కృషి చేయాలని డిఐఈఓ భాను నాయక్ అన్నారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పేరెంట్ ,టీచర్స్ మీటింగ్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇంటర్మీడియట్ స్టేజ్లో విద్యార్థులకు తెలిసి తెలియని వయసు రీత్యా వారికి అన్ని విషయాలపై అవగాహన ఉండేలా తీర్చిదిద్దాలి. అధ్యాపకులు పాఠాలు బోధిస్తే తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతగా పిల్లలకు మంచి చెడులు బోధించి క్రమశిక్షణ గల విద్యార్థిలుగా తీర్చిదిద్దాలి. పేరెంట్స్ టీచర్స్ ఇరువురి సమిష్టి కృషితోనే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ స్టేజ్ లో విద్యార్థులు పక్కదారి పడితే భవిష్యత్తు శూన్యమన్నారు. ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య బోధిస్తారు అన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఫిజిక్స్ వాలా, క్లాటు ద్వారా డిజిటల్ క్లాసులు బోధిస్తూ ఇంకా మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు.






దీని విద్యార్థులు అందిపుచ్చుకొని అత్యున్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎఫ్ఆర్ఎస్ సిస్టాన్ని ప్రవేశపెట్టిందని, దీంతో హాజరు నమోదు చేస్తారని చెప్పారు.రాబోయే రోజుల్లో పరీక్ష ఫీజు చెల్లించాలంటే తప్పనిసరిగా 70 శాతం అటెండెన్స్ ఉండాలన్నారు. లేనిచో పరీక్ష ఫీజుకు అనుమతించాలని హెచ్చరించారు. ఇది గుర్తించి తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రతిరోజు కళాశాలకు పంపించాలన్నారు. సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారని, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన ఉన్నదని రాబోయే రోజుల్లో కూడా ఈ మీటింగులు నిర్వహిస్తామని, ఈ అటెండ్ గాని తల్లిదండ్రులు వచ్చే మీటింగ్లకు తప్పనిసరిగా హాజరై మీ యొక్క విలువైన సూచనలు సలహాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు పేరెంట్స్ తమ సూచనలు సలహాలను సమావేశంలో చెప్పారు. అలాగే గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ కళాశాలలో ఎంతో విలువైన బోధన ఇచ్చారని తద్వారా మేము ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. వెంకటరమణ,అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు కేఎల్ఎన్ రావు ప్రణతి,శ్రీనివాసులు,వెంకన్న, నరసింహ చారి, నరేందర్, అంజయ్య, సునీత, గణేష్,ప్రసాద్, వీరు నాయక్, అపర్ణ,వీరేష్ లైబ్రేరియన్ జానకిరామ్ రెడ్డి, ఆఫీస్ స్టాఫ్ అన్వేష్ సుశాంత్ జాన్ ఆఫ్ ఖాన్ దుర్గయ్య బేగం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ థైరాయిడ్ హార్మోన్ల సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

## ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ వెలుగు ప్రదీప్ కుమార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** బీపీ, షుగర్, థైరాయిడ్, హార్మోన్ల సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ వెలుగు ప్రదీప్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మానవ శరీరంలోని అనేక గ్రంథుల నుండి విడుదలయ్యే హార్మోన్లు శరీరంలో జరిగే అనేక రకాల ప్రక్రియలను నియంత్రిస్తుంటాయని తెలిపారు.హార్మోన్లలో సమతుల్యం దెబ్బ తింటే పెద్దలు,చిన్నారులు పలు రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని చెప్పారు. ఈ సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. లేకపోతే బీపీ, షుగర్, ఊబకాయం, కొలెస్ట్రాల్, థైరాయిడ్, ప్రోలాక్టిన్ సమస్యలు, అడ్రినల్ గ్రంథి సమస్యలు, సంతానలేమి సమస్యలు, పిసిఓడి వంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తాను వైజాగ్ లోని కేజీహెచ్ హాస్పిటల్ లో డీఎం ఎండోక్రైనాలజీ విభాగంలో పట్టా పొందినట్లు చెప్పారు.తన సొంత ప్రాంతంలోని ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతి ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీస్టార్ హాస్పిటల్ లో అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు.పిల్లల్లో ఎదుగుదలలో లోపాలు, బీపీ, షుగర్,థైరాయిడ్,హార్మోన్ల వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.సూర్యాపేట జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదే విధంగా మెదడు నుండి నడుము వరకు అన్ని రకాల న్యూరో సమస్యలకు ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ వెలుగు సందీప్ కుమార్ కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్స్ 9010937551, 9989366772,



9963614275 లలో సంప్రదించవచ్చని తెలిపారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేసిన గ్రామస్తులు

**గుర్రంపోడు సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**

గుర్రంపోడు మండలం కట్టవారిగూడెం గ్రామంలోని షేక్ సయ్యద్ మియా చిన్న కూతురైన సఫియా గత కొన్ని రోజుల నుండి మానసిక వ్యాధితో బాధపడుతూ అనారోగ్యానికి గురైంది.కనీసం కుటుంబ అవసరాలకు నోచుకోని ఆ కుటుంబాన్ని పరామర్శించి శుక్రవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వీధి వీధి తిరుగుతూ ఆ బాధిత కుటుంబానికి 45,000 రూపాయలు సేకరించి విరాళంగా అందజేశారు.ఆర్థిక సహాయం అందజేసిన కట్టవారి గూడెం గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో చామలేడు మాజీ సర్పంచ్ చాడ చక్రవర్తి,మల్లెబోయిన శ్రీను, చాడ మల్లేష్,పర్సనబోయిన వెంకన్న,కట్ట వెంకన్న,షేక్ వహీద్,కట్ట సురేష్,మారగోని నరసింహ,షేక్ మోహిన్,కట్ట నరసింహ,కట్ట మల్లేష్,కట్ట ఏడుకొండలు,కట్ట యాదయ్య, కట్ట కృష్ణయ్య,కట్ట ఈశ్వరయ్య, షేక్ లతీఫ్,ఏకాలపు ఊశయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

**ఆత్మకూర్ ఎస్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**



యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఆర్ఎస్ఎస్ నల్గొండ విభాగ్ ప్రచారక్ కాచం సత్యనారాయణ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పాటు చేసి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం నెమ్మికల్ లో నిర్వహించిన శతాబ్ది ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశ సేవలో ఆర్ఎస్ఎస్ ఎప్పుడు ముందుంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఆర్ఎస్ఎస్ లో చేరి దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సుందర్, పగిడోజు పరిపూర్ణాచారి, కుంచం అశోక్, మనోహర్, శివాజీ, స్వయంసేవకులు, హిందుత్వ అభిమానులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):**



మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయం వద్ద మరియు జనంపెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన శరన్నవరాత్రి దుర్గ మాత పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు రామన్నపేట పట్టణం పై మరియు జనం పెల్లి గ్రామం పై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్ మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య నాయకులు ఆవుల శ్రీధర్, ఎండి అజాజ్, బొల్లం సతీష్, జాల అమరేందర్ రెడ్డి, నల్ల సైదులు, బాసాని రాజు, కల్లూరి నరేష్, వంగాల సంపత్, గట్టు శేఖర్, తంగేడిపల్లి బాబు, వంగాల గోవర్ధన్, వంగాల బాబు, గణేష్, స్వామి, శ్రీను, చందు, సాయి, రామలింగం, మింటు దుర్గామాత భవానీలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రరాష్ట్రాల వైఫల్యంతోనే యూరియా కష్టాలు

## సీతారామాకు చింతలు తొలగించాలి : రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు

## రైతు సంఘం మండల కమిటీ ఎన్నిక



**కారేపల్లి, సెప్టెంబర్26(జనంసాక్షి) :**
యూరియా కోసం ఎన్నడు లేని విధంగా రైతులు అవస్థలు పడుతున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాదినేని రమేష్, బంతు రాంబాబులు విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం సింగరేణి మండల మహాసభ శుక్రవారం భాగం రామనర్సయ్య భవన్ లో ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈమహాసభకు హాజరైన జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం యూరియా సబ్సీడీ తగ్గించుకునే ఎత్తుగడేలో భాగమే యూరియా కొరత అని అన్నారు. వ్యవసాయ రంగానికి సబ్సీడీలు తగ్గిస్తూ కార్పొరేట్ మిత్రులకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు. దేశంలో 52 శాతం వ్యవసాయ రంగంపై ఆధాపడిన రైతాంగాన్ని సబ్సీడీలు ఎత్తివేస్తున్న మోడీ, 1శాతం ఉన్న తన కార్పొరేట్ మిత్రులకు రూ.16లక్షల కోట్లు సబ్సీడీ ఇచ్చిందన్నారు. రైతాంగ వ్యతిక విధానాలు అవలంభిస్తున్న ప్రధాని మోడీ రైతు వ్యతిరేక చట్టాలైన మూడు రైతు చట్టాలను దొడ్డిదారిన అమలుకు ప్రయత్నిస్తుందని దానిలో భాగంగా విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్ సెలక్షన్ కమిటీకి పంపిందన్నారు. విద్యుత్ సవరణ చట్టంతో ప్రీపెయిడ్ మీటర్లు పెట్టి, నగదు బదిలీ పేరుతో విడుతల వారిగా సబ్సీడీలు ఎత్తివేస్తారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ను బడ్జెట్‌ను గ్రీన్ చానల్ ద్వారా రప్పించి చిత్తశుద్దితో పూర్తి చేయాలన్నారు. ఫారెస్టు క్లియరెన్స్ త్వరతగతిన వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ రైతు డిక్లరేషన్ అమలను విస్మరించిందన్నారు. రూ.31 కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా రూ.16వేల కోట్లు రుణమాఫీ చేసి మాఫీ పూర్తి అయిందని ప్రకటించటం సిగ్గుచేటన్నారు. 40 శాతం రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు విడుదల రైతు భరోసాను ఎగవేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదన్నారు. రభీ బోనస్ ఇంతవరకు జాడలేదని, పంట పరిహారం అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. రైతాంగ సమస్యలపై రైతు సంఘం రైతులను సమీకరించి పోరాటం చేయనున్నట్లు తెలిపారు.

**రైతు సంఘం నూతనకమిటీ ఎన్నిక**
సింగరేణి మండలం తెలంగాణ రైతు సంఘం నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షులుగా ముండ్ల ఏకాంబరం, కార్యదర్శిగా వజ్జా రామారావులను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శి చింతనిప్పుల చలపతిరావు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, బానోత్ బన్సీలాల్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, సోసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు, మండల నాయకులు తలారి దేవప్రకాశ్, కరపటి సీతారాములు, పాపినేని నాగేశ్వరరావు, వల్లభినేని మురళి, బొజెడ్ల గోవిందరావు, భాగం వెంకటప్పారావు, ఎస్‌కె.సైదులు, కల్తి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

## విద్యారంగ అభివృద్ధికి కట్టుబడిన ప్రభుత్వం - వైరా ఎమ్మెల్యే

కారేపల్లి, సెప్టెంబర్26(జనంసాక్షి) : విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంతర్‌రెడ్డి విద్యరంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి, ప్రభుత్వ రంగ విద్యను ప్రోత్సహిస్తున్నారన్నారు. విద్యార్థుల ఉన్నతికి అధ్యాపకుల కృషితో పాటు, తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎంతో అవసరమన్నారు. తమ పిల్లల ప్రవర్తన, చదువుల విషయంలో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రగతి కార్డులను తల్లిదండ్రులకు అందించారు. ఈ,సంధర్భంగా ప్రిన్సిపాల్ విజయకుమారి కారేపల్లి కళాశాలకు అదనంగా ఆరుతరగతి గదులు నిర్మాణానికి నిధులు మంజూరుకు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గదుల నిర్మాణానికి ఎస్టిమేషన్ వేయించాలని సూచించారు. అనంతరం కళాశాలలో బతుకమ్మ అడారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు సుధారాణ, వేణు, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, దుర్గాప్రసాద్, వనిత, పార్థసారథి, యాకయ్య, లక్ష్మినారాయణ, రమా, కాసిం, రాంబాబు, బాబురావు, షాజిదా, కవిత, కఅష్ణవేణి, యాకూబ్ పాషా, సుధీర్, సిబ్బంది మదార్, ఖాసిం, వెంకటేశ్వరరావు, కావేరి, సరస్వతి, ఖదర్ తదితరులు పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మ జయంతి**
కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా అమె చిత్రపటానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పూలమాలలు వేసి నివాళ్లుఆర్పించారు. చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తిని కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాఫ్, దారావత్ భద్రునాయక్, ఎండీ.యాకూబ్అలీ, బానోత్ హీరాలాల్, గుగులోత్ హర్షా, ఆదెర్ల రాములు, మాలోత్ బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.





# కారేపల్లిలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల ధర్నా

## జీవో నెం.64ను రద్దు చేయాలి - సీఐటీయు

**కారేపల్లి, సెప్టెంబర్26(జనంసాక్షి) :**
గిరిజన అశ్రమ పాఠశాల, హాస్టల్స్ పని చేసే డైలీ వర్కర్ల సమస్యలపై శుక్రవారం సీఐటీయు ఆధ్వర్యంలో కారేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జీవో నెం. 64 రద్దు చేయాలని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, డైలీ వేజ్ వర్కర్స్ యూనియఎ (సీఐటీయు) జిల్లా నాయకులు బమ్మ అనంతరాములు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ పద్దతిలో హాస్టల్ డైలీ వర్కర్లుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం అమలు చేయడం లేదని కేవలం రూ.11,700 మాత్రమే వేతనంగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతీసుకవచ్చిన జీవో నెం.64 నేటి ప్రభుత్వం అమలుకు పూనుకోని వేతనాలు సగానికి సగం తగ్గిస్తుందన్నారు. ప్రస్తుత ఇస్తున్న మాదిరిగానే కలెక్టర్ గెజిట్ ద్వారా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలని, పర్మినెంట్ చేయాలని, హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు దిబండగా మారిన జీవో నెంబర్ 64 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులనే తీసు కోవాలని, పూర్తి కాలం పనిచేస్తున్న వారికి పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. 15 రోజులుగా సమ్మె చేస్తున్నారని, విద్యార్థులకు వార్డెన్లే వంట చేస్తున్నారన్నారు. విద్యారంగం ఉన్నత స్థితికి తెస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రభుత్వం హాస్టల్ డైలీ వర్కర్ల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధఅతం చేస్తామని కె నరేంద్ర హెచ్చరించారు. అనంతరం కారేపల్లి మండలానికి వచ్చిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో నాయకులు మతఅ, నంద, జి.పద్మ, యు.రాధా, ఎం.గురవ మ్మ, పి.కృష్ణ, సారంగి, కోటమ్మ, సుభద్ర, బావ్ సింగ్, వెంకట్రాం, శ్రీను, ద్వాలి, ఎం.బావ్ సింగ్, పి.అనంత రాములు, స్వరూప, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**కారేపల్లి, సెప్టెంబర్26(జనంసాక్షి) :**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకను శుక్రవారం కారేపల్లి,విశ్వనాధపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, రజక సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ జిల్లా నాయకులు రేగళ్ల మంగయ్య మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్పూర్తిని ప్రపంచానికి తెల్పిన వీర వనిత అని కొనియాడారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు కనతాల ఉపేందర్, దాసరి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సత్యం, బెల్లంకొండ వేలాద్రి, యాడారి వెంకన్న, బెల్లంకొండ రాములు, తాళ్లూరి జానకి రాములు. తుపాకుల దర్గులు, జూపల్లి నాగేశ్వరరావు, చెరుకూరి వీరభద్రం.తనకం విజయ్ కొండూరు సత్యం, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదర వీర ప్రతాప్ టోనీ, పొలగాని శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు నరేందర్, తలారి దేవప్రకాష్, పాసిన్ని నాగేశ్వరరావు, హొటల్ రాము, జిలకర వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.



## రామన్నపేట మండలంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను

# వెంటనే మరమ్మత్తు చేయాలి

### సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి కార్యాలయం ముట్టడి-వంటా వార్పు :డి ఈ హామీతో ధర్నా విరమణ



**రామన్నపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** రామన్నపేట మండల వ్యాప్తంగా ధ్వంసమై గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్ల గుంతలను వెంటనే పూడ్చి నూతన రోడ్లు నిర్మించాలని, ప్రజల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్త రోడ్ల సమస్యలపై ఆర్ అండ్ బి కార్యాలయం ముట్టడించారు. గ్రామాల నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై బారీ బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక మండల కేంద్రంలో ఉన్న కార్యాలయం ముట్టడించి అక్కడే వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ మండలంలో ప్రధాన రోడ్డైన రామన్నపేట -అమ్మనబోలు, రామన్నపేట వయా కక్కిరేణి, ఎన్నారం, రామన్నపేట-పెద్దకాపర్తి ప్రధాన రహదారులు గుంతల మాయమై ప్రయాణాలు నరకగూపంగా మారుతున్నాయని, గత పది సంవత్సరాల క్రితం వేసిన రోడ్ల తప్ప కొత్తగా వేసింది లేదని అన్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే ప్రధాన రోడ్ల పట్ల అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి సరైనది కాదని, తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్య పట్ల ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధ్వంసమైన రోడ్ల మూలంగా ఆర్టీసీ బస్సులు నడవక విద్యార్థులు చదువుకోలేక విద్యకు దూరమవుతూ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారని అన్నారు. అనేక పర్యాయాలు ప్రజలు నిరసన కార్యక్రమాలు నిర్వహించి వినతులు అందించిన ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని వాపోయారు. తీవ్రమైన ప్రజా సమస్యల దృష్టిలో పెట్టుకొని వెంటనే యుద్ధ ప్రాతిపదికన ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తులు చేయాలని లేని పక్షంలో వేలాది మందితో కలెక్టరేట్ ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నా చేస్తున్న ఆర్ అండ్ బి కార్యాలయం ముట్టడి నిర్వహించి వంటావార్పు చేస్తున్న సిపిఎం శ్రేణులను స్థానిక పోలీసులు ఎస్ఐ చొరవతో సరిదిచెప్పి అనంతరం ఆర్ అండ్ బి డిఈ సురేందర్ కు వినతి పత్రం అందజేశారు. డిఈ హామీతో ముట్టడి విరమించడం జరిగిందని తెలిపారు. వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, వేముల సైదులు, ఎండి రషీద్,అవనగంటి నగేష్, తొలుపునూరి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్,శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,పావిరాల మత్యగిరి,ఆవనగంటి రవీందర్,గోగు లింగస్వామి,ఎసఎఫ్ ఐ మండల కార్యదర్శి గంగాదేవి అంజయ్య,జోగుల ధనలక్ష్మి,బొడ్డుపల్లి సంధ్య,ఎర్ర రవీందర్, తొలుపునూరి చంద్రశేఖర్, గంటెపాక శ్రీకృష్ణ, పృద్వి,జనపాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## రీజనల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్చాలి

## 27న మహాధర్నాను జయప్రదం చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

**భువనగిరి, సెప్టెంబర్ 26(జనంసాక్షి) :** రీజనల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) అలైన్‌మెంట్‌ను వెంటనే మార్చాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో భువనగిరి మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్ల పేరుతో వేలాది ఎకరాల భూములను రైతుల నుంచి గుంజుకుంటున్నాయని తీవ్ర విమర్శలు గుప్పించారు. అసలు ప్రతిపాదన ప్రకారం ఔటర్ రింగ్ రోడ్డుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉండాల్సిన రీజనల్ రింగ్ రోడ్‌ను, ఎమ్మెల్యేలు, మంత్రులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసం మారుస్తున్నారని ఆరోపించారు. ఉత్తర భాగంలో తుర్కపల్లి, రాజపేట, యాదగిరిగుట్ట, మోటకొండూరు మండలాల మీదుగా భువనగిరి మండల చివరి గ్రామాల దగ్గరగా వెళ్లాల్సిన రహదారి మధ్యలోకి మళ్లించారని ప్రశ్నించారు. ఇప్పటికే రైతులు యాదగిరిగుట్ట ఆలయం, హైదరాబాద్-వరంగల్ రహదారి, కాళేశ్వరం ప్రాజెక్టు కాలువలు, హైటెన్షన్ విద్యుత్ లైన్ల కోసం భూములు కోల్పోయారని, మిగిలిన భూమిని కూడా ట్రిపుల్ ఆర్ పేరుతో తీసుకుంటే రైతులు ఏ విధంగా బతుకుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తప్పు నిర్ణయాలను విరమించుకుని పాత అలైన్‌మెంట్ ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని, నిర్వాసితులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కమిటీ సభ్యులు కొండ అశోక్, పాండాల మైసయ్య, అబ్దులపురం వెంకటేష్, కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే





**భువనగిరి,సెప్టెంబర్ 26(జనం సాక్షి)** భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరి లో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ రంగం లో జరుగుతున్న పలు మార్పులు మరియు ఉపాధి అవకాశాల గురించి తెలిపారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ ప్రసంగ ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పి గోవర్ధన్ రెడ్డి , సోమచంద్రుడు పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సరిత, ఏవో సునీత రెడ్డి, ఎండి ఇస్మాయిల్, అనిత, నాగరాజు, క్రాంతి, అమర్నాథ్, సౌజన్య, శ్రీలత, అమూల్య, సుజాత, రమేష్, మౌనిక, అహ్మద్, అఖిల్, శ్వేత, పారిజాత, మహేష్, బాలరాజు, శైలజ, ఉమా, రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై మరిన్ని ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించి ప్రజానాట్యమండలి కళాకారుల చేత పాటలతో ఐలమ్మ త్యాగాన్ని కొనియాడారు.

**రామన్నపేట, (జనంసాక్షి):**

## యూరియానుఅందుబాటులో ఉంచి కొరతను తీర్చాలి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



**మాద్గులపల్లి సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** రైతులకు యూరియాను అందుబాటులో ఉంచి కొరతను తీర్చాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సీపీఎంనాయకులు నగిరే.క్రిష్ణయ్య అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ మొదలై నెల రోజులు కావస్తున్న ఎరువులు అందు బాటు లో లేక రైతన్నలు తీవ్రఇబ్బందులకుగురవుతున్నారన్నారు.యూరియా కోసం అర్థమ రాత్రి రెండు గంటల నుంచి క్యూ లైన్ లలోనిలబడినిద్రాహారా లు మాని ఆకలిని తట్టుకొని రోజుల తరబడి రైతన్న లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తారే తప్ప రైతన్నల గోడు పట్టదని ప్రభుత్వాలు రైతుల కుఎలాంటి ఇబ్బంది కలగకుండా స్టాక్ తెచ్చి పెడుతున్నమని చెబుతూ ఇప్పటి వరకు యూరియా కొరతను తీర్చలేదని ఆయన అన్నారు.యూరియా కొరత తీవ్రంగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు రాష్ట్రానికి తొమ్మిది మెట్రో టన్నులయూరియాఅవసరముండ గా కేవలం ఐదు మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని ఆయన తెలియజేశారు.అన్నదాతల కోసం ప్రభుత్వాలు స్పందించక పోవడం ఆందోళన కలిగిస్తుందని ఆయనఅన్నారు.ఇక్కడున్న వ్యవసాయ శాఖ అధికారులు టోకెన్ సిస్టంతో ఒక రైతుకు ఒక టోకెన్ ఇవ్వడంతో రెండు ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా 5 ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా 10 ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా ఇస్తున్నారు ఎటు సరిపోని స్థితిలో పంటలు నష్టపోయే పరిస్థితి అన్నదాతలకు ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రైతులగోసనుపట్టించుకోని సరిపడా ఎరువులు అడిగిన రైతులందరికీ ఇవ్వాలని దళారు వ్యవస్థను నియంత్రించి ప్రతి షాపులో యూరియా అందుబాటులో తక్కువ ధరలకు దొరికే విధంగా చేయాలని ఆయన అన్నారు. లేని ఎడల సిపిఎం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని రైతులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,మండల నాయకులు బొమ్మకంటి అంజయ్య, పతానిశ్రీను, చారి,బొంగరాల వెంకటయ్య,ఊరుకొండ శ్రీను, తండురాజు, ఎలిజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలతో అద్భుతాలు సృష్టించాలి

○ప్రపంచం వేగంగా ముందుకు సాగడానికి ఇంజినీర్లే ప్రధాన కారణం ○ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి ○విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాయి ○ విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇన్‌టెరిమ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 26(జనం సాక్షి):** విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే వినూత్న ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే అద్భుతాలు సాధ్యమవుతాయని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇన్‌టెరిమ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్కిల్స్ స్ప్రింట్ 1.0 హ్యాకథాన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఈ-గవర్నమెంట్, సస్టైనబులిటి అండ్ ఎన్విరాన్‌మెంట్, స్మార్ట్ ఎడ్యుకేషన్, హెల్త్ టెక్, మీడియా అండ్ గేమింగ్ టెక్ అనే ఐదు విభాగాల్లో నిర్వహించారు. ఎనిమిది గంటల పాటు సాగిన ఈ హ్యాకథాన్‌లో విద్యార్థులు తమ వినూత్న ఆలోచనల ఆధారంగా రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. అత్యుత్తమంగా రూపొందించిన ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా కొత్త ఆవిష్కరణలు చేయడానికి ఇష్టపడి ప్రయోగాలు చేస్తేనే సమాజ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఇంజినీర్ల సృజనాత్మక ఆలోచనలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాయని అన్నారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా, తయారీ, వ్యవసాయం, ఆటోమొబైల్ తదితర రంగాల్లో ఇంజినీర్ల పాత్ర కీలకం. విద్యార్థులందరూ స్టార్టప్స్ ద్వారా లేదా కంపెనీలతో అసోసియేట్ అవుతూ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, నిర్వహణ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలజీ అప్‌డేట్స్ వంటి అంశాలను అలవర్చుకోవాలని, ప్రపంచం వేగంగా ముందుకు సాగడానికి ఇంజినీర్లే ప్రధాన కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్స్ యూనివర్సిటీ నూతన డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వై.వి. దాసేశ్వరరావు

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ, దేశ్‌ముఖి నూతన డైరెక్టర్‌గా ప్రొఫెసర్ యెండ్లూరి వెంకట దాసేశ్వరరావు నియమితులయ్యారు. శుక్రవారం యూనివర్సిటీ ఇన్‌టెరిమ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ దాసేశ్వరరావు మాట్లాడుతూ, విజ్ఞాన్స్ విద్యాసంస్థల్లో భాగస్వామ్యం కావడం గర్వకారణమని, యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇచ్చిన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్యాంపస్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బిట్స్ పిలానీ-హైదరాబాద్ క్యాంపస్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా పనిచేసిన ప్రొఫెసర్ దాసేశ్వరరావు, గతంలో విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (దేశ్‌ముఖి)లో హెచ్ఓడీగా, ప్రిన్సిపాల్‌గా కూడా సేవలందించారు. 40కి పైగా జర్నల్స్‌లో పరిశోధన పత్రాలు ప్రచురించిన ఆయన జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. కొత్త డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ దాసేశ్వరరావుకు విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## సీఎంఆర్ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

సీఎంఆర్ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో మిల్లర్లు, అధికారులతో సీఎంఆర్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సీఎంఆర్ గడువు నవంబర్ 12 నాటికి పెంచడం జరిగిందని తెలిపారు.మిల్లర్లు అందరూ సహకరించి గడువు నాటికి సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు.మిల్లులను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ సీఎంఆర్ పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు.వచ్చే సీజన్ కు సంబంధించి ప్రతి మిల్లర్ తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించవలసిందిగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము, ఏఎస్ఓ శ్రీనివాసరెడ్డి, మిల్లర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన ఎస్పీ నరసింహ, అధికారులు, సిబ్బంది



ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు

## సిఎస్ పి పాయింట్ ల ఏర్పాటు

### ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేష్

**వేములపల్లి సెప్టెంబర్ 26 (జనంసాక్షి):**

స్టేట్ బ్యాంక్ ఇండియా ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించేందుకు మహిళస్వయం సహా యక సంఘాలలోని సభ్యులకు స్వయం ఉపాధి కల్పించేందుకు నూతనంగా పే పాయింట్ఆధ్వ ర్యంలో ఎస్ బి ఐ,సిఎస్ పి పాయింట్ లను ఏర్పాట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని స్టేట్ బ్యాంక్ఆఫ్ఇండియా వేములపల్లి బ్రాంచిఫీల్డ్ఆఫీసర్ గన్న వెంకటేష్ అన్నారు. శుక్ర వారం వేములపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ బి ఐ,సిఎస్ పి పాయింట్ ను పే పాయింట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కనుకు నరేష్ ,ఐకెపి సీసీ చిరుమర్రి గోపినాథ్ లతోకలిసిప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిధిలోని పరిసర గ్రామాలకు చెందినఖాతా దారుల సమయన్నీ హృదకాకుండా ఖాతాదారులకు.మెరుగైనసేవలనుఅందించేందుకు ఎస్ బి ఐ,సిఎస్ పిపాయింట్ఉపయోగపడుతుందన్నారు.ఈ పాయింట్ లో ఎస్ బి ఐ ఖాతాదారులు రోజుకు రూ .30000 వరకు డబ్బులు వేసుకోవడం తోపాటు నగదు తీసుకోనే అవకాశంఉందన్నారు. స్వయం సహాయక సంఘాల పొదుపు అప్పు డబ్బులు వేసుకోవడంజరుగుతుందన్నారు. పే పాయింట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ ఎస్ బి ఐ,సిఎస్ పి పాయింట్ లో భారత్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన ఖాతాలు, ఏటీఎం లావాదేవీలతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఇతర పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి చిరుమర్రి గోపినాథ్, వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జడ రాములు యాదవ్, శెట్టిపాలెం మాజీ ఎంపీటీసీ మజ్జిగపు సుధాకర్ రెడ్డి, లతో పాటు ఎస్ బి ఐ,సిఎస్ పి పాయింట్ నిర్వాహకురాలు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## త్రుటీలో తప్పిన పెను ప్రమాదం

### శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండొద్దు

### గోదాల జానకి రామ్ రెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26,( జనం సాక్షి)**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పురాతన భవనాలు కుప్పకూలుతున్నాయి. తెల్లవారుజామున పట్టణంలోని 25వ వార్డ్ సంతోష్ నగర్ లో భారీ వర్షాల కారణంగా కోళ్ల శ్రీనివాస్ పురాతన ఇల్లు కూలి భారీ ఆస్తి నష్టం జరుగగా, తృటిలో ప్రమాదం తప్పి స్వల్ప గాయాలతో కుటుంబ సభ్యులు బయటపడ్డారు. సమాచారం తెలిసిన వెంటనే వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి సంబంధిత అధికారులకు సమాచారం అందజేయడంతో మున్సిపల్ కమిషనర్ ఎంఆర్ఓ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సంఘటన ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇంకా మూడు రోజుల పాటు వర్షాభావ సూచనలు ఉండడంవల్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు పురాతన కట్టడాలలో నివసించేవారు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దగ్గరుండి సహాయక కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్ రెడ్డి, గోవర్ధనచారి,శ్రీనివాస్ రాథోడ్, యశ్వంత్ మున్సిపల్,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# "మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం "





**టేకులపల్లి, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం " శుక్రవారం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి సులోచనరాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఎటువంటి లోటు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించుటకు సిద్ధంగా ఉందని, ఇందులో భాగంగానే ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ శ్రీ కృష్ణ ఆదిత్య డిజిటల్ బోర్డ్స్ సౌకర్యాన్ని, సైన్స్ విద్యార్థుల కొరకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వారిచే ఎఅపసెట్, నీట్ క్లాసులను ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు అందించడం, టెలి మానస్ ద్వారా విద్యార్థుల సమస్యలకు పరిష్కారం, మానసిక ప్రశాంతత కొరకు యోగ, అదే విధంగా స్టూడెంట్స్ కౌన్సిలర్లకు శిక్షణ ఇప్పించి విద్యార్థులకు ప్రతి కళాశాలలో అందుబాటులో ఉంచడం తోపాటు మానసిక ఉల్లాసం కొరకు వారంలో ఒకసారి క్రీడలు కూడా నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు కళాశాలలోని అన్ని సదుపాయాలను సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పిల్లలను ప్రతిరోజు కూడా కళాశాలకు హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కళాశాలలో సైన్స్ ల్యాబ్స్ గ్రంథాలయంలోని విలువైన పుస్తకాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి,బాబురావు,వేణుగోపాల్, శంకర్రావు, శ్రీనివాసరావు, యాకూబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్ నాగేశ్వరరావు, సాంబయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కాలేజీ భవనానికి మరమ్మతులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**టేకులపల్లి, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** టేకులపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనమునకు ప్రత్యేక మరమ్మత్తుల నిర్మాణ పనులు చేపట్టుటకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల మరమ్మత్తుల కోసం ప్రత్యేకంగా దృష్టి సారించి నిధులు కేటాయించడం పట్ల అభినందనలు తెలుపుతూ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, మండలంలోని వివిధ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

- దీన్ దయాళ్ ఆశయ సాధనకు కృషి చేయాలి
- పేదల సంక్షేమం కోసం బీజేపీ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది
- మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలోచనలు, ఆశయాలు, సిద్ధాంతాలను గుర్తు చేసుకుంటూ స్థానిక నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఎల్లప్పుడూ సమాజంలోని చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు చేరాలని, పేదవాడికి విద్య, ఆరోగ్యం, గౌరవం లభించాలని ఆశయంగా పెట్టుకున్నారని గుర్తు చేశారు. ఆయన అంత్యోదయ సిద్ధాంతం దేశ రాజకీయాలకు, సామాజిక అభివృద్ధికి దిశానిర్దేశం చేసిందని అన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త పాటుపడాలని, పేదల సంక్షేమం కోసం బీజేపీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించడం కూడా భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కాడి బసవయ్య, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, నాయకులు నోముల గణేష్, మాజీ జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, మాజీ మండల కోశాధికారి సీత లక్ష్మి, సీత మణికంఠ, జగదీష్, జైల్లా వేణు తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల 50 వేల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే వేముల



**రామన్నపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** మండలం లోని కొమ్మయిగూడెం గ్రామానికి చెందిన బెల్లి ఎల్లయ్య అనారోగ్యంతో నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఉండగా విషయాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి నుండి చికిత్స నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి ని ఎల్లయ్య కుటుంబ సభ్యులకు శుక్రవారం నకిరేకల్ క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మాయిగూడం గ్రామ శాఖ అధ్యక్షులు మోటే మారయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగు ఆనంద్, గోపగోని సహదేవ్, బాలగోని గణేష్, వనం చంద్రశేఖర్, బెల్లి విక్రమ్ తదితరులు ఉన్నారు.



## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన టూల్ కిట్ల పంపిణీ

**నేరేడుచర్ల (జనంసాక్షి ):** మున్సిపాలిటీ పరిధిలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనకు గతంలో అప్లై చేసుకుని,ఆయా వృత్తులకు శిక్షణ తీసుకున్న వారికి టూల్ కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలను విశ్వకర్మ యోజన కోసం కేటాయించడం జరిగిందని, సుమారు 30 లక్షల మంది మొదటి విడతల్లో లబ్ధి పొందారని, ప్రతి లబ్ధిదారునికి శిక్షణ సమయంలో రోజుకు 500 రూపాయల స్టైఫండ్ ఇవ్వడంతో పాటు, ఐదు శాతం వడ్డీతో లక్ష రూపాయల రుణం మరియు 15 వేల రూపాయల ఆయా వృత్తికి సంబంధించిన పనిముట్లని ఇవ్వడం జరిగిందని, టూల్ కిట్లను అందుకున్న వారిలో వెన్నం సురేష్ నాయుడు, మందుగుల శ్రవణ్ కుమార్, సూరోజు సైదాచారి ఉండగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు,జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు గంధం శావయ్య, నాయకులు తాళ్ళ నరేందర్ రెడ్డి, పగిడి శ్రీనివాస్, దేవిరెడ్డి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన ఇండ్లను పరిశీలించిన అధికారులు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26 ( జనం సాక్షి)** గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు గాను మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డులలో దెబ్బతిన్న ఇండ్లను మున్సిపల్ అధికారులతో కలిసి రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. సంతోష్ నగర్ లో గల కురిమెట్ల వెంకటేశ్వర్లు గృహం పూర్తిగా దెబ్బతినగా, సీతారాంపురం కు చెందిన కుంచాకూరి కృష్ణవేణి గృహాము, టకా రోడ్లో గల సంగీత్ గృహాము, మహమ్మద్ జోహార్అబి లకు చెందిన గృహములు పాక్షికంగా కూలినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున శిథిలమైన ఇండ్లలో ఉండకుండా సురక్షితమైన ప్రదేశాల్లో ఉండే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వారి వెంట డిప్యూటీ తాసిల్దార్ రజనీకాంత్, ఆర్ఐ ఠాకూర్ రామకృష్ణ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.



## అంగరంగవైభవంగా అంగన్వాడి సిబ్బంది బతుకమ్మ వేడుకలు



**మాడ్గులపల్లి సెప్టెంబర్ 26(జనంసాక్షి) :** తెలంగాణసంస్కృతిసాంప్రదాయానికి ప్రతీక ప్రకృతి ప్రసాదించిన తీరక పూలను సేకరించి అందంగా పేర్చి ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే బతుకమ్మ వేడుకలను శుక్రవారంమండల కేంద్రం లో మాడ్గులపల్లి సెక్టార్ పోషణమాసం కార్యక్రమంలో భాగంగా సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు బతుకమ్మ సంబరాలను ఉత్సాహపూరితవాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్,లక్ష్మి మాట్లాడుతూ మహిళలు అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ

**హాలియా, సెప్టెంబర్ 26 జనంసాక్షి :** ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం మిర్యాలగూడ నందు అనుముల మండలం శ్రీనాథ పురం గ్రామానికి చెందిన పాల్వాయి రవి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్సీ దృషికి తీసుకురావడంతో వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 2లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించటం జరిగింది. శుక్రవారం మంజూరైన అట్టి చెక్కును వారి కుటుంబ సభ్యులకు నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి అందజేశారు.



# సారథి నగర్‌లో సమస్యలు పరిష్కరించండి

○ ఎంబీ గార్డెన్ నుంచి దానవాయు గూడెం వరకు గల రోడ్డును వెడల్పు చేసి,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

○ సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర : ఖమ్మం డివిజన్ సీపీఎం కార్యదర్శి వై.విక్రమ్



**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ సారథి నగర్,మేకల నారాయణ నగర్,గణేష్ నగర్ లల్లో అనేక సమస్యలు తాండవం చేస్తున్నాయని, అధికారులు దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అన్నారు. 48వ డివిజన్ సీపీఎం శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా పాదయాత్ర బృందానికి కాలనీవాసులు అనేక సమస్యలు తెలిపారు. కాలనీలల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు, మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాదయాత్ర బృందానికి తెలిపారు. జనవాసాల మధ్యగల ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు,చెత్త పేరుకు పోయి దుర్వాసన వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.పిచ్చి చెట్లను తొలగించి ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేయాలని కోరారు.ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ మేకల బిక్షమయ్య ఫంక్షన్ హాల్ నుంచి దానవాయి గూడెం వెళ్లే రోడ్డును వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.రోడ్డుపై భారీ గుంతలు ఉండటం వలన వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మున్నేరుకు సైడ్ వాల్ నిర్మించేందుకు దానవాయిగూడెం పార్కు సమీపంలో కాంక్రీట్ మిక్చర్ యూనిట్ నెలకొల్పడం వలన టిప్పర్లు, డంపర్ లు ఈ రహదారి వెంట నిత్యం తిరుగుతూ ఉండటం వలన రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని, వాహన దారులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. చిన్న పిల్లలు, వృద్దులు, మహిళలు నిత్యం సంచరించే రహదారి కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ప్రజలు ఆందోళన చెందుతున్నా రన్నారు. అధికారులు వెంటనే స్పందించి 48వ డివిజన్ లోని పలు కాలనీ లల్లో గల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ పాదయాత్రలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, స్థానిక నాయకులు తోకల బాబు, మద్దెల పుల్లారావు, పెద్దప్రోలు రామకృష్ణ, శ్రీధర్,డాక్టర్ కృష్ణారావు, హనుమంతరావు, కన్నెకంటి శ్రీనివాసచారి, గండు లక్ష్మీ నారాయణ, చామకూరి నాగేశ్వరరావు, చిర్రా శ్రీను,గోసుల వీరభద్రం,రబ్బాని లక్ష్మయ్య, భిక్షం,బైరి బాబు,నిమ్మటూరి ఆంజనేయులు, చంద్రశేఖర్,విజయ్ కుమార్, ఎస్కే. రహీం, ఇ.నాగేశ్వరరావు, రామకృష్ణ,అంజయ్య,గుమ్మడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో పార్టీ గెలుపుకు కృషి చేయాలి

**రఘునాథపాలెం (జనంసాక్షి):** రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల సన్నాహక సమావేశం లో పాపటపల్లి ఎంపీటీసీ పరిధిలోగల వీఆర్ బంజార్ గ్రామం లో ముఖ్య నాయకులు బూతు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్ బంజార్ ఇంచార్జి పాకలపాటి శేషగిరి, పాపటపల్లి ఎంపీటీసీ ఇంచార్జ్ ఖాదర్ బాబా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరూ కలసి కట్టుగా పని చేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిలో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గం లో ఉన్న ఏకైక మండలం రఘునాథపాలెం మండలం అన్నారు. ఈ మండలం అభివృద్ధికి ఎన్నడు లేని విధంగా ఈ 22 నెలల పాలనలో ఎవరు ఊహించని విధంగా నిధులు సమకూర్చి అభివృధి చేశారని తెలిపారు. ఈ సంక్షేమం, అభివృద్ధి నీ గ్రామం లోని ప్రతి ఇంటికి తీసుకెళ్లి వారికి వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండలరావు, గూగులోత్ రాముల , మహేష్, జోల నరేంద్రబాబు, భూక్యా రాములు, సైదులు, కోడి చంద్రయ్యా, జూకంటి నాగ చారి తదితరులు పాల్గొన్నారు.

## చలో భద్రాచలం ధర్మ యుద్ధం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**అశ్వారావుపేట సెప్టెంబర్ 26, (జనంసాక్షి):** అశ్వారావుపేటలో చలో భద్రాచలం ధర్మ యుద్ధం వాల్ పోస్టర్ ఆవిష్కరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలోని గిరిజన భవన్లో ఈనెల 28న చలో భద్రాచలం ధర్మ యుద్ధం వాల్ పోస్టర్ ను అశ్వారావుపేట ఆదివాసి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసి ఐక్యతతో కదిలి రావాలని ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్కరు ధర్మ యుద్ధ పోరాటం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎస్టి చట్టబద్ధత లేని లంబాడీలను తొలగించాలని ప్రతి ఒక్కరు ఉద్యమించాలని భవిష్యత్తు ఆదివాసి తరాలను కాపాడటానికై ఆదివాసీ ధర్మ యుద్ధం ఉద్యమం ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు.

# గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

### జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**కూసుమంచి సెప్టెంబర్, 26 ( జనంసాక్షి) :** మండల పరిధిలోని పాలేరు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చందనబోయిన. గాంధీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటీవల అకాల మరణం చెందారు.అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు భూక్యా.సురేష్ నాయక్ తెలువగా స్పందించి న సురేష్ వారి స్వగృహం పాలేరు గ్రామానికి వెళ్లి అర క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. సురేష్ తో పాటు గా కాంగ్రెస్ నాయకులు యడవెల్లి. రామి రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, యువజన కాంగ్రెస్ బెల్లంకొండ కిరణ్,కూసుమంచి మండల నాయకులు దోమల వెంకన్న, తైదాల. వీరాస్వామి, పులగరి వీరబాబు, ఉపేందర్ రెడ్డి,షేక్ మీరా, బాలాజీనాయక్, లచ్చయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు బోనస్ కాంగ్రెస్ ఘనత



**టేకులపల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు దసరా కానుకగా 5500 రూపాయలను బోనస్ గా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతని ఐ ఎన్ టి యు సి నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ ఎల్ ఎస్ ఎన్ క్యాంపులో ఐఎన్‌టియుసి ఓబి యూనియన్ అధ్యక్షులు ముచ్చ సుధాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,ఐఎన్టీయూసీ గౌరవ అధ్యక్ష సలహాదారులు కోరం సురేందర్, కాంట్రాక్ట్ కార్మికులు ఐఎన్టియుసి యూనియన్ జనరల్ ఆల్బర్ట్, జనరల్ సెక్రటరీ గోచి కొండ సత్యనారాయణ, ఇల్లందుఏరియా వైస్ ప్రెసిడెంట్ జే,వెంకటేశ్వర్లు ,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్యా నాగేశ్వరావు, కోయ గూడెం ఫిట్ సెక్రటరీకోసూరి సత్య నారాయణ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ 135 సంవత్సరాలుగా నడుస్తున్నప్పటికీ ప్రైవేటీకరణ ప్రారంభం అయినప్పుడు నుండి ఇప్పటివరకు ఎన్ని యూనియన్లు ఉన్నా ఏ ప్రభుత్వం వచ్చిన కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కాంట్రాక్టు కార్మికుల శ్రేయస్ కోసం సమాలోచనలు చేసి దసరా కానుక బోనస్ కల్పించడం అభినందనీయం అని తెలుపుతూ ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ మినిమం వేజ్ బోర్డు కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ ద్వారా మెడికల్ సౌకర్యాలను అందించడానికి సింగరేణి యాజమా న్యం వారితో ఐఎన్టియుసి యూనియన్ వారు మాట్లాడారని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు డ్యూటీలో ఉన్న, లేకున్నా, ఎలాంటి ఆక్సిడెంట్ ద్వారా మరణించిన 40 లక్షల రూపాయలను అందించేటట్టు అగ్రిమెంటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు, క్యాంప్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో 300 ప్రైవేట్ కార్మికులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ ఎన్ టి యు సి యూనియన్ లో కార్మికులు పెద్ద ఎత్తున చేరినట్లు తెలిపారు. బోనస్ ప్రకటించిన సందర్భముగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి యూనియన్ సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావు, అంబాల చంద్రమౌళి, తాటి శ్రీధర్ పొడెం సతీష్ ,అజీజ్ పాషా, మహమ్మద్ జావేద్ ,గుగులో శ్రీను, నంగయ్య, కటారి బాబు, సతీష్ కాంట్రాక్ట్ కార్మికులు కంపెనీ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కనకయ్య



**టేకులపల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో శుక్రవారం పర్యటించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. దాసు తండా గ్రామ పంచాయతీలో గల బంగారు మైసమ్మ తల్లి ఆలయం బజారుకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పెట్రాం చెలక గ్రామం నందు సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్ బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి, బోడు ఎస్సైలు రాజేందర్,శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో జక్కుల లక్ష్మిగణేష్ గాంధీ, పంచాయతీరాజ్ ఏఈ నవీన్, కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, ఇస్లావత్ రెడ్యానాయక్, మోకాళ్ళ పోశాలు, గడ్డం మధురెడ్డి, బానోతు భద్రు నాయక్, మూడు సంజయ్, నర్సింగ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.